# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 25-12-2025 పేజీలు : 8


పెద్దపల్లి : మన ఊరు.. మన బడిలో భాగంగా జిల్లాలోని ఓదెల మండలం కొలనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక డైనింగ్ హాల్, అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒక తరగతి గదిని నిర్మించిన ఓ మాజీ ప్రజాప్రతినిధి తనకు రావాల్సిన సుమారు 12లక్షల రూపాయల బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ ఏడాదిన్నర కాలంగా తిరుగుతున్నాడు. అయినా కూడా ఒక్క రూపాయి బిల్లు రాలేదు. ఈ విధంగా ఆయనే కాదు చాలా గ్రామాల్లో చేపట్టిన పనులకు బిల్లులు రాక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 5.5కోట్ల నుంచి 6 కోట్ల రూపాయలు వరకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేయాల్సి ఉంది. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు.. మన పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి చేపట్టిన పనుల బిల్లులు మంజూరు కావడం లేదు. దీంతో పనులు చేసిన వాళ్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఏడాదిగా బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో సదరు వ్యక్తులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు చేసి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల బాధ్యులు, మాజీప్రజాప్రతినిధులు పనులు చేశారు. ఎంబీ రికార్డులు పూర్తయినా కూడా ప్రభుత్వం బిల్లులను విడుదల చేయకపోవడంతో తాము బతికేది ఎలా అని ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో సుమారు 6 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉండడం గమనార్హం. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలుమార్చాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమానికి 2021-22లో శ్రీకారం చుట్టింది. మూడేళ్లలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు.

# ఏడాదిన్నరగా ఎదురుచూపులు




- మన ఊరు.. మన పాఠశాల బిల్లులు రాక ఇక్కట్లు.
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న మాజీప్రజాప్రతినిధులు
- బిల్లులు విడుదల చేయకుంటే చావే శరణ్యం అంటున్న బాధితులు

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు




- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం - కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలి
- కాలువల ద్వారా గ్రామాలలో చెరువులు, కుంటలు నింపుకోవాలి - ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి రావాలి.
- నేను కాంగ్రెస్, బిఆర్ఎస్, ఇండిపెండెంట్ అనే ఆలోచన మానుకోవాలి - ఎల్లప్పుడూ తోడుగా, అండగా ఉంటాను
- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం - మనందరం కలిసి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుదాం.

మిగతా 8లో...



# ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కడారి రమ ప్రసాద్ బీజేపీలో చేరిక

బండి సంజయ్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం

మిగతా 8లో...

# దివ్యాంగులు రాజకీయాల్లో రాణించాలి

### - నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్



**స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):** దివ్యాంగులు సైతం రాజకీయ రంగంలో రాణించాలని నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన దివ్యాంగురాలైన ఇల్లందుల తిరుపతమ్మ ని గ్రామపంచాయతీ కార్యాలయంలో నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి అజీమ్ మాట్లాడుతూ దివ్యాంగురాలైన తిరుపతమ్మ సర్పంచ్ గా గెలవడం దివ్యాంగ సమాజానికి చాలా సంతోషకరమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని రాబోయే అన్ని ఎలక్షన్లలో పోటీకి దివ్యాంగులు ముందుకు రావాలని కోరారు. సమాజంలో దివ్యాంగులకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే సకలంగుల కంటే ఎక్కువగా ప్రజలకు సేవ చేస్తారని తెలుపుతూ దివ్యాంగుల ఓటు బ్యాంకును పరిగణలోకి తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా నామినేటెడ్ పోస్టులలో కూడా దివ్యాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర సహాయక కార్యదర్శి బండారి మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జనగాం జిల్లా అధ్యక్షులు పంతులు ప్రభాకర్, జిల్లా కోశాధికారి దికొండ సాయిరామ్, జిల్లా సహాయ కార్యదర్శి పోరండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ సేవా సమితి సభ్యులకు ప్రమాద బీమా పథకం అందజేత




**వరంగల్ సిటీ, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):** నగరంలోని 41వ డివిజన్ శంభునిపేటలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ వారి సౌజన్యంతో సంఘ సభ్యులందరికి 15 లక్షల రూపాయల ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) పథకాన్ని అందచేయటం జరిగింది. బుధవారం శంభునిపేట శ్రీ కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో సంఘ సభ్యులందరికి పోస్టల్ బ్యాంక్ అకౌంట్స్ తెరచి ఈ పోస్టల్ బీమాను అందచేశారు. ఈ సందర్భంగా హనుమాన్ సేవా సమితి బాధ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు సామాజిక భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ భీమా పథకాన్ని అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి సభ్యులతో పాటు పోస్టల్ బ్యాంక్ సిబ్బంది దారం లావణ్య, అనీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# కేశ బోయిన దూడయ్య దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం, కొండాపురం గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేశాబోయిన దూడయ్య దశదినకర్మకార్యక్రమంలో పాల్గొని,చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని కల్పించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిఈ కార్యక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేందర్ రావు,మాజీ సర్పంచ్ ఎనగందుల మురళి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఖదీర్, బూత్ కన్వీనర్ కన్నబోయిన కుమారస్వామి, నాయకులు:- కనుకుంట్ల లక్ష్మీనారాయణ కనుకుట్ల అశోక్, పిన్నింటి సోమయ్య,గాదె రమేష్ మరియు స్థానిక కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించాలని ఆశ వర్కర్ల ధర్నా

### మూడు సంవత్సరాల నుండి పెండింగ్ వేతనాలు చెల్లించలి



**డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లేప్రసి సర్వే చేయాలని ఆశా వర్కర్లను అన్ని జిల్లాలలో ఆరోగ్య శాఖ అధికారులు ఆదేశిస్తున్నారు ప్రజలకు సేవలు అందించడానికి ఆశా వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము కానీ లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తారా? లేదా ?అనేది ప్రశ్నార్థకంగా మారింది .కొన్ని జిల్లాలలో ఆశాలకు డబ్బులు చెల్లించాలని పైనుండి మాకు ఆదేశాలు రాలేదనిఅధికారులు అంటున్నారు మరికొందరు అధికారులు మీరు సర్వేలు చేయండి తర్వాత చూస్తామంటున్నారు ప్రతి సంవత్సరం ఇలానే డ్యూటీలు చేస్తున్నాము కానీ గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ అదనపు డబ్బులు రావట్లేదని ఆశాలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదనపు వేతనాలు చెల్లించకుండా ఆశలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తుందనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే నిత్యవసర సామాన్లకు అధిక రేట్లు పెరిగాయని ఆశ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీస వేతనం 18000 ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది

# బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యం కోసం మరుగుదొడ్లు నిర్మింప చేస్తాం

### శివాలయంలో మంచి నీటి బోరును మరమ్మత్తు చేసి ప్రజలకు అందిస్తాం- రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి



**రాయపర్తి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో మరుగుదొడ్లు లేక ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన రాయపర్తి సర్పంచ్ గారీ సయేంద్ర బిక్షపతి బుధవారం బస్టాండును అధికారులతో కలిసి సందర్శించి త్వరలో బస్టాండ్ ప్రయాణికుల సౌకర్యం కోసం మరుగుదొడ్ల నిర్మింప చేస్తామని అన్నారు. మరియు శివాలయం వద్ద బోర్ బావి పనిచేయడం లేదని గ్రామస్తుల సూచన మేరకు దానిని పూర్తిస్థాయిలో రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రామచంద్రయ్య గారు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోతి కళ్యాణ్ తతీతరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బూడిద సురేందర్ కూతురు శ్రీ క్రిప్సీ, శ్రీ చైత్ర ల నూతన ఫలా పుష్పలంకరణ కార్యక్రమనికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్'ఆధ్వర్యంలో నూతన సారీని గిఫ్ట్‌గా పంపి, ఆశీర్వదించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామిస్థానిక నాయకులు అయిన ఎండీ అన్వార్, మొర్రి రాజేందర్, కందుకూరి వెంకన్న, బూడిద యాకయ్య,తదితరులు పాల్గొన్నారు

# ఓసీల సింహగర్జనకు భారీగా తరలిరండి

### - వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు




**వరంగల్ సిటీ, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వచ్చే నెల జనవరి 11వ తేదీన నిర్వహించే ఓసీల సింహగర్జనకు వెలమ కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వినాయక కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం రంగశాయిపేటలో ఓసిల సింహగర్జన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఓసీల హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాటం చేసి ఓసిల ఐక్యతను చాటాలని తెలిపారు. అందుచే జనవరి11న జరగబోయే సభలో జిల్లాలోని వెలమ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనవిజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సుభాష్ రావు వెంట శ్రీనివాస్ గుప్త తదితరులు ఉన్నారు.

## 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా తనిఖీ అధికారి



ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 24

రేగొండ మండలంలో నిర్వహిస్తున్న 108 అంబులెన్స్ ను ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ శివ కుమార్ జయశంకర్ జిల్లా మేనేజర్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేసి అత్యవసర సేవల గురించి అవగాహన కల్పించారు స్పెషల్ ఆడిటర్ కిషోర్ ప్రజలకు అందుతున్న సేవలు కాల్ వచ్చిన వెంటనే 30 సెకండ్స్ లో స్పందించాలని అంబులెన్స్ లోని మందులను పరికరాలను పరిశీలించారు ఇందులో ఈ ఏం టి దేవేందర్,ప్రణీత్ కుమార్ పాల్గొన్నారు.

## నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్‌కి సన్మానం



ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 24

నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నుకోబడినటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్, సన్మానం చేయడం జరిగింది. నవ చైతన్య యూత్ అధ్యక్షులు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు రాజు నాయక్, వినోద్, నవీన్, విజయ్, నిఖిల్ నాయక్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి




లింగాల గణపురం, డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి):-

మండలం మండలంలోని గుమ్మడివెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి హెర్మోన్ గాస్పెల్ మినిస్ట్రీస్ - గుమ్మడవెల్లి వారు నిర్వహించిన క్రిస్మస్ సెలెబ్రేషన్స్ లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ ,స్థానిక సర్పంచ్ సుమలత రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, మాణిక్యపురం సర్పంచ్ చౌదరిపల్లి విజయ్ భాస్కర్, స్థానిక ఉప సర్పంచ్ కూకట్ల శ్రీను, గ్రామాశాఖ అధ్యక్షులు ఐలయ్య , గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు

# ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి - మనందరం కలిసి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వెయ్యాలి



లింగాల గణపురం, డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి)

కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 60మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 60లక్షల 06వేల 960రూపాయల విలువగల చెక్కులను అలాగే రఘునాతపల్లి మండలానికి సంబందించిన 95 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 95లక్షల 11వేల 11రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పంపిణి చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నాకు అవకాశం ఇస్తే లింగాల ఘనపూర్, మండల నీ కి గోదావరి జలాలు తీసుకువచ్చి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం అశ్వరావుపల్లి, నవాబ్ పేట రిజర్వాయర్లను నింపి కాలువల ద్వారా రెండు మండలాలకు సాగు నీరు తీసుకువచ్చానని తెలిపారు. రెండో పంటకు సైతం పూర్తి స్థాయిలో సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కొత్తగా ఎంపికైన సర్పంచులు మీ మీ గ్రామాలలో చెరువులు, కుంటలను కాలువల ద్వారా నింపుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. నేను కాంగ్రెస్, బిఆర్ఎస్, ఇండిపెండెంట్ అనే ఆలోచనను మానుకోవాలని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలని ఎన్నికల తర్వాత అభివృద్ధి పైన మాత్రమే దృష్టి పెట్టాలని వెల్లడించారు. ఎల్లప్పుడు మీ అందరికీ తోడుగా, అండగా ఉంటానని రాజకీయాలకు అతీతంగా గ్రామాలను, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. మనందరం కలిసి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో , మార్కెట్ వైస్ చైర్మన్ శివ కుమార్, తహసీల్దార్లు, ఎంపీడివోలు, ఇతర అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గ్రీన్ వుడ్ విద్యార్థులు

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఈనెల 23వ తేదీన హనుమకొండలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన అండర్ 14 ఇయర్స్ కోకో బాలుర మరియు బాలికల రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో కే.ప్రశాంత్ బాలికల విభాగంలో వి.అక్షర రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.వీరు ఈనెల 29, 30,31 వతేదీలలో వికారాబాద్ లోని తాండూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అదేవిధంగా విద్యార్థులు వివిధ స్థాయిలో జరిగే



క్రీడా పోటీల్లో పాల్గొని రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

# ఆన్లైన్ మోసాల పట్ల తగు జాగ్రత్తలు

### ఎస్ ఐ హేమలత




చిట్యాల( ప్రజా జ్యోతి) డిసెంబర్ 24,

ఆన్లైన్ మోసాల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై హేమలత తెలిపారు. బుధవారం ప్రాడ్ కా పుల్ స్టాప్ అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఒడితల శ్రీ వివేకానంద స్కూల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ మోసాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తూ వ్యక్తిగత భద్రత అపరిచిత వ్యక్తులకు ఫోన్లో వచ్చిన ఓటీపీలు తెలపడం లాంటివి బ్యాంక్ అకౌంట్ నెంబర్లు పాస్వర్డ్ అపరిచిత వ్యక్తులకు తెలుపరాదని అన్నారు విద్యార్థులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అపరిచితులతో స్నేహం చేయరాదని వివరించారు. సైబర్ నేరానికి గురి అయిన వారు 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు వెంటనే ఫిర్యాదు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు విద్యార్థులు పోలీసు సిబ్బంది లాల్ సింగ్ రాజు విదర్శ్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# కల్యాణలక్ష్మి,చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం



**వెంకటాపురం డిసెంబరు 24 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులతో కలిసి 59 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆడపిల్లల తల్లిదండ్రులు అమ్మాయికి పెళ్లి చేసిన వెంటనే కల్యాణ లక్ష్మి దరఖాస్తు చేసుకుంటే మూడు నెలల్లో చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ పంచాయతీ పరిధి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య కార్యాలయం సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్,పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యువ నాయకులు బాలసాని వేణు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,నాయకులు బాలసాని మధు,శ్రీరాముల రమేష్,పిల్లారిశెట్టి మురళి ,మద్దుకూరి ప్రసాద్,కొత్తగా ఎన్నికైన సర్పంచులు,పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వెంకటాపురం,డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ప్రజలకు ఎంతో అవసరమైన నూతన ఆధార్ సేవా కేంద్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది.వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలు,వివిధ సేవలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి.ఇకపై వెంకటాపురం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఆధార్ నమోదు,అప్డేట్ సేవలు పొందవచ్చని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**ప్రజల ఇబ్బందులకు పరిష్కారం**

ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ..ఇప్పటివరకు ఒక్క ఆధార్ కేంద్రంపైనే మండల ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదని,దీంతో బయోమెట్రిక్,అడ్రస్,మొబైల్ నెంబర్ అప్డేట్‌లకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని చెప్పారు.ప్రజల సమస్యలను గుర్తించి నూతన ఆధార్ సేవా కేంద్రం మంజూరు చేయడంలో కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్,ఈఎస్డీ (మీసేవ)కమిషనర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.యుఐడిఏఐ మార్గదర్శకాలు తప్పనిసరిఆధార్ సేవా కేంద్రంలో యుఐడిఏఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని,రేట్ చార్ట్ ప్రకారం



మాత్రమే రుసుములు వసూలు చేయాలని దేవేందర్ స్పష్టం చేశారు.అధిక రుసుములు వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

**శాశ్వత ఆధార్ నిర్వాహకుల సేవలు ప్రశంసనీయం**

ఈ నూతన ఆధార్ సేవా కేంద్రంలో శాశ్వత ఆధార్ నిర్వహకులు చిట్యాల రోజా,చక్రి ప్రజలకు వేగవంతమైన ,పారదర్శక సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఆధార్ నమోదు,సవరణ ప్రక్రియలు ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.వారి సేవా నిబద్ధతతో మండల ప్రజలకు ఆధార్ సంబంధిత సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

**ప్రజల్లో హర్షం**

నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభంతో వెంకటాపురం మండల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేదవంతంగా అందనున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ ,వెంకటాపురం మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విబిజీ రాంజీ బిల్లును రద్దు చేయాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న



**పాలకుర్తి డిసెంబర్ 24/ ప్రజా జ్యోతి /** కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి నూతనం గా తీసుకువచ్చిన విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు బుధవారం నియోజకవర్గ కేంద్రం రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేయడంతో ఉపాధి హామీ చట్టాన్ని కోట్లాది మంది ప్రజల ఉపాధిని కాలరాసింద న్నారు కూలీలకు చెల్లించే నిధులు ఎవరు చెల్లించాలని స్పష్టత లేదన్నారు జాబ్ కార్డులు రెగ్యులేషన్ పేరుతో ఇప్పటికే కోట్లాదిమంది ఉపాధి కూలీల తొలగింపు ప్రక్రియ ప్రారంభించింది అన్నారు వి బి జి రాంజీ అనే సాధారణ పథకాన్ని తీసుకురావడానికి ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.గత 20 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ద్వారా గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు పేద ప్రజలకు లబ్ధి చేకూర్చిందన్నారు. కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించాలని నూతన పథకంలో 120 రోజులకు పొడిగించామని మభ్యపెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, ముస్కు ఇంద్రారెడ్డి, బాబు,పద్మ, వెంకటనారాయణ, ప్రభాకర్, ఒగ్గుల కొమురయ్య, యాదమ్మ, కుమార్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు

# పాపయ్య పేట గ్రామంలో పశువుల వైద్య శిబిరం



**చెన్నారావుపేట డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ గొర్రెలు మేకలు పెంపకం దారులకు నట్టల నివారణ మందును తాగించాలని అన్నారు. గొర్రెలకు ,మేకలకు నట్టల నివారణ మందులను ఉచితంగా అందజేశారు. తమ గొర్రెలకు మేకలకు ప్రతి ఒక్కరు నట్టల నివారణ కోసం పశు వైద్య అధికారులు, సూచించే మందును తాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, మంగీలాల్, రమేష్ , గ్రామ కార్యదర్శి రాజు, మాజీ ఎంపీటీసీ. మొగిలి కేశవరెడ్డి, వార్డ్ మెంబర్స్. మరాఠీ కట్టయ్య, గుర్రం రవి, బండి రమేష్, మరపలా వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయం

**అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన**

**పల్లర్గుడా సర్పంచ్ గుగులోత్ సరోజన-సమ్మయ్య**



**సంగెం,డిసెంబర్24(ప్రజాజ్యోతి):** గ్రామ ప్రజల సంక్షేమం మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పల్లరిగూడ సర్పంచ్ సరోజన సమ్మయ్య గ్రామంలో పైపు లైన్ అభివృద్ధి పనులను బుధవారం రోజున ప్రారంభించారు.గత కొద్ది రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించారు సర్పంచ్ దంపతులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ ప్రజలు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో మన గ్రామాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్'గ్రామంగా తీర్చిదిద్దుతాం."అని సర్పంచ్ సరోజన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సదానందం,బొమ్మల కట్టయ్య,ఉపసర్పంచ్ బొమ్మ కొటేషం,వార్డు సభ్యులు బొంత శ్రీకాంత్,రాజేశ్వరి,మాదురి,సురేష్,సౌందర్య,రజిత,నర్సయ్య,గ్రామ పెద్దలు పాల్గొని సర్పంచ్ చేస్తున్న కృషిని అభినందించారు


# వర్ధంతి వేడుకలలో మధువంశీకృష్ణ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 24** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండ దినేష్ తండ్రి గుండ రమేష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట జిల్లా కార్యదర్శి టౌన్ ప్రెసిడెంట్ గంగాధర్ రవీందర్ యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య తిరుపతి నరసింహారావు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్లంరాజు మాటూరు లవన్ బాబు ఉయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలో సర్పంచులకు నాయక్ పార్టీ అండగా ఉంటుంది

**-నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దరవత్ సాంబయ్య నాయక్**




సంగెం,డిసెంబర్24(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు ఎల్లప్పుడు నాయక్ పార్టీ అండగా ఉంటుందని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దరవత్ సాంబయ్య నాయక్ అన్నారు.ఈ సందర్భంగా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం అభినంద నియమని అన్నారు.ఈ సందర్భంగా సాంబయ్య నాయక్ మాట్లాడుతూ ..గెలిచిన తర్వాత సర్పంచ్ గ్రామానికి ప్రతినిధి పార్టీలతో సంబంధం లేకుండా అందరూ సర్పంచ్‌కు సహకరించినప్పుడే గ్రామం "ఆదర్శ గ్రామం"గా మారుతుందని అన్నారు.సర్పంచులు గ్రామ వికాసానికి పునాదులు అని, వారికి ఆర్థికంగా,చట్టపరంగా అండగా నిలిచినప్పుడే "గ్రామ స్వరాజ్యం" సిద్ధిస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యువత పాల్గొన్నారు

## మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన జఫర్గఢ్ 8వ వార్డు నెంబర్ రొడ్డ మమత రాజు

ప్రజా జ్యోతి జఫర్ గఢ్25.12.2025



బుధవారం రోజున హన్మకొండ కనకదుర్గ కాలనీలో శాసనస భ్యులు కడియం శ్రీహరి నివాసం నందు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిసి జాఫర్ గడ్ మండల కేంద్రంలో జఫర్గఢ్ రామాల యం నుండి హన్మకొండ పోయే రోడ్డు అభివృద్ధి కోసం చర్చించడం జరిగింది అలాగే వార్డు అభివృద్ధి కి ఎమ్మెల్యే నిధులనుండి గ్రాంట్ విడుదల చేయాలని కోరగా శాసనసభ్యులు కడియం శ్రీహరి సానుకూలంగా సందర్భించి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే వివిధ అభివృద్ధి పనుల కోసం జఫర్గఢ్ 8వ వార్డు నెంబర్ రొడ్డ మమత రాజు చర్చించడం జరిగింది..

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు



పాలకుర్తి డిసెంబర్ 24/ ప్రజా జ్యోతి/ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా వచ్చిన ఏపీ 16 టి వై 1688, ఏపీ 28 టి ఏ 7432 లోడుతో వచ్చిన రెండు లారీల ను తనిఖీ చేయగా పిడిఎస్ బియ్యం మని సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ కు అప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు. సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఫిర్యాదు మేరకు ఝూర?ంట్ కు చెందిన డ్రైవర్ల, పై లారీ ఓనర్లు ఐతే కృష్ణ ఐతే శ్రీకాంత్ హైదరాబాద్కు చెందిన వారిపై కేసు నమోదు చేసి డ్రైవర్లను రిమాండ్ పంపినట్లు వారు తెలిపారు. పరారీలో ఉన్న లారీ ఓనర్లు ఐతే కృష్ణ ఐతే శ్రీకాంత్ లు ఖమ్మం జిల్లా మధిర నుండి మహారాష్ట్రకు పిడిఎస్ బియ్యం 370 క్వింటాలు దాదాపు 16 లక్షల విలువ ఉంటుందని తెలిపారు. పరారీలో ఉన్న లారీ ఓనర్లను పట్టుకుంటామని తెలిపారు.

# ఓటమి సర్పంచ్ ఎన్నికల్లో మాత్రమే

**ప్రజల హృదయాల్లో కాదు - యువ నాయకుడు కట్కూరి పద్మ నరేందర్**



చిట్యాల( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 24, సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా తన ఆత్మవిశ్వాసాన్ని లక్ష్యాన్ని కోల్పో లేదని యువ నాయకుడు కట్కూరి పద్మా నరేందర్ స్పష్టం చేశారు ఓడింది ఎన్నికల్లో మాత్రమే జీవితంలో కాదు ఈ ఓటమి చాలా నేర్పించింది అని నరేందర్ వ్యాఖ్యానించారు 20 సంవత్సరాలుగా కష్టపడినప్పటికీ సర్పంచ్ టికెట్ రాని మాట వాస్తవమేనని ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని వారు నా మీద నమ్మకంతో నా మొదటి ప్రయత్నంలోనే అత్యధికంగా ఓట్లు వేసి నాకు అండగా ప్రజలు నిలిచారని అన్నారు ఎన్నికల ఫలితాలను ప్రజాస్వామ్యం ఒక భాగంగా స్వీకరిస్తూ ప్రజల తీర్పును గౌరవిస్తున్నానని తెలిపారు రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ప్రజల కోసం పనిచేయాలని సంకల్పం మాత్రం ఎప్పటికీ తగ్గదని నరేందర్ వాపోయాడు ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత దగ్గరవుతానని కట్కూరి పద్మా నరేందర్ పేర్కొన్నారు గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శు భాకాంక్షలు తెలుపారు

## రైతుల ఐక్యతను దెబ్బతీయడం కోసమే సహకార సంఘాల ఎన్నికల రద్దు

వర్ధన్నపేట డిసెంబర్ 24, ప్రజా జ్యోతి సహకార సంఘాలను సంఘాలను రద్దు చేసే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను రద్దుచేసి నామినేట్ పదవుల ( పోస్టుల) విధానాన్ని ప్రవేశపెట్టడం రైతుల ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాల్పడుతుందని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్నారు ఈ విధానాల ద్వారా రైతులు ఐక్యంగా లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు .1964 లో వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం రైతులను ప్రోత్సహించడం దేశానికి ఆహార భద్రత కల్పించడం లక్ష్యంగా సహకార సంఘాలు ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు వ్యవసాయ మార్కెట్ తర హాలో నామినేట్ పోస్టుల విధానాన్ని కొనసాగించడం సహకార సంఘాలను రైతుల నుంచి దూరం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్న విధానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించాడు నామినేట్ పోస్టుల విధానాన్ని తక్షణమే విరమించాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రైతులు ఐక్య పోరాటాలు ద్వారా సహకార సంఘాలను కాపాడుకో వాలని



పిలుపునిచ్చారు రాజకీ యాలకతీతంగా వ్యవసాయంపై ఆధారపడి జీవించే పంటలు పండిస్తున్న నిజమైన రైతులను మాత్రమే సహకార సంఘాలకు ఎంపిక చేస్తేనే సేవలు సమర్థంగా అందు తాయని ఆయన అభిప్రాయపడ్డారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాలకు నామినేట్ పోస్టుల విధానాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో రాష్ట్రవ్యాప్తంగా రైతు సంఘాలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం సబ్‌డివిజన్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ పనుల కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాటారం సబ్‌డివిజన్ పరిధిలో నర్సింగాపూర్ నుంచి పాత రేగులగూడెం వరకు 2.30 కోట్లు కాటారం నుంచి సబ్‌స్టేషన్ పల్లి దుబ్బగూడెం 3.00 కోట్లువల్లెంకుంట నుంచి మానేరు వరకు 1.80 కోట్లుమహదేవ్‌పూర్ నుంచి గోదావరి వరకు 3.00 కోట్లు పలిమేలలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి గోదావరి వరకు 3.24 కోట్లు కాటారం మండలం సుబ్బయ్యపల్లి నుంచి ప్రతాపగిరి వరకు 3.50 కోట్లు బెగ్లూర్ నుంచి గోదావరి వరకు 2.50 కోట్లు మొత్తం 19.34 కోట్ల విలువైన పనులకు నిధులు మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకి కోట రాజబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## కార్పొరేటర్ గందే కల్పన నవీన్‌కు అభినందన

వరంగల్ సిటీ, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి): గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ను డివిజన్ ప్రజలు అభినందించారు. డివిజన్ లోని పిన్నవారి వీధిలో నూతనంగా రోడ్డు నిర్మించి సంవత్సర కాలం అవుతున్న సందర్భంగా పిన్నవారి వీధి ప్రజలందరు బుధవారం సమావేశమై కార్పొరేటర్ కు ఆహ్వానం అందించారు. కాలనీలో నాణ్యమైన రోడ్డును నిర్మించినందుకు ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలతో కలిసి కార్పొరేటర్ ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభి వృద్ధియే తమ ధ్యేయమని, డివిజన్లో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చకిలం సతీష్, పిన్న




నారాయణ, శ్రీ మాత శ్రీను, సత్యనారాయణ, పాండే, పోకల రాము, మహారాజ్ శివకుమార్, కేదాశి కిరణ్, చకిలం మేకాంబరం, జి సంతోష్, ఆర్ రాజు, కే కళ్యాణ్, భార్గవరామ్, బాదం వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, తోట కేదారి తదితరులు పాల్గొన్నారు

# బయోగ్యాస్ ప్లాంట్లకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- బాలసముద్రం, ప్రధాన కార్యాలయంలో గల బయోగ్యాస్ ప్లాంట్ల పరిశీలన
- హార్టికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహణ



వరంగల్ సిటీ, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి): బయోగ్యాస్ ప్లాంట్ లకు వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బయో గ్యాస్ ప్లాంట్ తో పాటు, బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ లను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బయో గ్యాస్ ప్లాంట్ లు పని చేయడం లేదని వెంటనే సమస్యను గుర్తించి రెండు ప్లాంట్ లకు మరమత్తులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. అంతకుముందు మేయర్ ఛాంబర్ లో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని అధికారులకు తగు సూచనలు చేస్తూ మీడియన్ లలో హై టెన్షన్ కేబుల్స్ ఉండే ప్రాంతంలో ఏపుగా పెరిగే మొక్కలను నాటకుండా చూడాలని, సెంట్రల్ మీడియన్ ల నిర్వహణ పక్కాగా ఉండాలని, హరిత హారంను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా మొక్కల పెంపకం చేపట్టాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, ఈ ఈ లు మహేందర్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, గోల్కొండ శ్రీను, ఏ ఈ సంతోష్ కుమార్ తో పాటు హార్టికల్చర్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ ఫకీర్ వాడ నుండి గోదావరి వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం 3 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినందుకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# పేరు మార్చారు నిధుల విడుదల మరిచారు



పర్వతగిరి,డిసెంబర్24 (ప్రజాజ్యోతి) ఓ కేంద్ర ప్రభుత్వమా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చివేసి, వీబీ జీ రామ్ జీ చట్టం అనే కొత్త పేరు పెట్టారు, సరే పాత చట్టం ద్వారా మంజూరై, నిర్మాణాలను పూర్తి చేసుకున్న వాటి బిల్లులు చెల్లింపులు మరిస్తే ఎలా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఎం.జీ ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ద్వారా మంజూరి అయినా నాటుకోళ్ల షెడ్ నిర్మాణం పూర్తి చేసుకొని, సంబంధిత అధికారులతో ప్రారంభించుకొని, మూడునెలలు దాటినా కాని బిల్లులు రాలేదని, వెంటనే నిధులు విడుదల చేయాలని లబ్ధిదారుడు కొల్లూరి నాగరాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసాడు. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ స్వయం ఉపాధి పొందడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయినా నాటుకోళ్ల షెడ్ (దాదాపు 3లక్షలు) సంబదిత అధికారుల పర్యవేక్షణ, సూచనలు ద్వారా నాణ్యమైన నిర్మాణం పూర్తి చేసుకున్నాగాని ఇంతవరకు బిల్లులు విడుదల చేయలేదని, కానీ ఆ పథకానికి ఉన్న మంచి పేరును (సామాన్య ప్రజలందరికీ తెలిసిన పేరు) తొలగించడం గ్రామీణ రైతుల మన్ననలను కోల్పోయారని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. కేంద్రంలో అధికారం ఉందని పథకం పేరు తొలగించారు సరే, అదే అధికారం ఉన్న మీరు నిధులు విడుదల ఎందుకు చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. తన లాగ చాలా మంది రైతులు వివిధ రకాల పనులు పూర్తి చేసుకొని, నిధులు విడుదల కోసం ఎదురు చూస్తున్నారని, తక్షణమే నిధులు విడుదల చేయాలనీ రైతు కొల్లూరి నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ చిదురు శంకర్



పర్వతగిరి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి) క్రిస్మస్ 2025 సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రం లోని పాస్టర్ యాకుబ్ రావ్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ పాల్గొని సంఘ పెద్దలతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత,వార్డు మెంబర్ రాజు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు

ఎమ్మెల్యే,నాగరాజు



వర్ధన్నపేట, డిసెంబర్ 24(ప్రజా జ్యోతి) సర్వ మానవ సమా నత్వం, శాంతి, సహనం, ప్రేమ, కరుణ వంటి మ హత్తర విలువలను బోధించి ఆచర ణలో చూపిన యేసు క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు .తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలు, ఘర్షణలు లేని సమాజాన్ని నిర్మించు కోవాల్సిన అవసరం ఉందని, అన్ని మతాలను సమానంగా గౌరవించినప్పుడే సామాజిక సమరసత సాధ్యమవుతుందని తెలిపారు.తెలంగాణలో అన్ని మతాలకు సమాన గౌరవం, అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమని స్పష్టం చేశారు.దేవుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరూ ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.

# శ్రీ నారాయణ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25 మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను కులమత విభేధం లేకుండా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి పాల్గొని మాట్లాడుతూ, అన్ని మతాలు ప్రేమ, శాంతి, మానవత్వాన్ని బోధిస్తాయని అన్నారు. విద్యార్థులు కుల%-%మత భేదాలను దాటుకుని ఐక్యతతో జీవించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శశిధర చారి క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థులు క్రిస్మస్ గీతాలు, నృత్యాలు, నాటికలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ అలంకరణలతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న చారి ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# కొత్తపల్లి సర్పంచ్ సునీత రాజేష్ ఖన్నాలకు పిఏసిఎస్ డైరెక్టర్ల సన్మానం



వర్ధన్నపేట డిసెంబర్ 24, ప్రజా జ్యోతి వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో మండలంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ కొడగాని సునీత రాజేష్ ఖన్నాలను వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించారు. ప్రజల నమ్మకంతో భారీ మెజార్టీ సాధించడం అభినందనీయమని, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని డైరెక్టర్లు ఆకాంక్షించార .సర్పంచ్ సునీత%-%రాజేష్ ఖన్నా మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్లు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యువతి యువకులు స్పోర్ట్స్ మీట్ ను సద్వినియోగం చేసుకోవాలి

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 24**

యువతి యువకులు స్పోర్ట్స్ మీట్ ను సద్వినియోగం చేసుకోవాలని మేరా యువ భారత్ వాలంటీర్లు రాజు వెల్దండ సురేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న , గణపురం మొగుళ్లపల్లి, మల్హర్ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు ఆయా మండలాల యువజన సంఘాలు 9640 88 16 70, నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ (నమోదు) చేసుకోవాలని, అన్నారు. ఎంట్రీ ఫీజు లేదని 27, 28 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడలను గణపురం పిఎం శ్రీ మోడల్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలని తహసీల్దార్ ఎస్ఐని కలిసి విజ్ఞప్తి చేసిన సర్పంచ్ రాధికా శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 24**

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు బుధవారం గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు కలిసికట్టుగా పనిచేసి గణపురం పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా సహాయ సహకారాలు అంద జేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## పలు శుభాకార్యాలలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 24**

గణపురం మండల కేంద్రంలోగడ్డమీది రాకేష్ -ప్రత్యూష ల కూమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరంకాంగ్రెస్ సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు శ్రీకాంత్- పల్లవి ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గణపురం బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు హఫీజ్, నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మహ్మద్ ఇమ్రాన్,మహ్మద్ వాజిత్, షేక్ సలీం,ఆరెల్లి అభి, తరాల భరత్,షేక్ బాచి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సర్పంచులకు ఘన సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 24**

గణపురం మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులు కొండాపురం గ్రామ సర్పంచ్ మద్దెల విజయ అశోక్ వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ ముప్పిడి నాగరాజు లను వార్డు సభ్యులకు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చాద కిష్టస్వామి ముదిరాజ్ మత్స్య శాఖ కార్యదర్శి కొంతం గణపతి మత్స్య శాఖ డైరెక్టర్ గూల్లా రాజకుమార్ మునిగాల రమేష్ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ జోడు ప్రదీప్ నాయకులు గంగారవేణి నరేందర్ తీగల శ్రీకాంత్ కీర్తి రాజు అచ్చునురి సంపత్ బొల్లా గణేష్ చాగర్తి శ్రీనివాస్ మునిగాలా దయాకర్ మేడి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్ నందు ఘనంగా క్రిస్మస్ సంబురాలు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 24**

గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సి.ఎస్.ఐ హోలీ మాన్యువల్ చర్చ్ విశ్వాసకులు, యేసు క్రీస్తు ఆరాధకులు విద్యార్థిని, విద్యార్థుల చేత పాటలు, నృత్యాలు చేయించి ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంతా క్లాజ్ , మేరీ మాత వేషధారణలతో వివిధ ప్రదర్శనలు నిర్వహించి, కోలాహలం చేస్తూ ఆద్యంతం అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ కుల, మత ,ప్రాంత ,జాతీయతకు క్రీస్తు జన్మదినం ఒక ప్రతీక అని ప్రపంచ దేశాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు డైరెక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు



,చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, యేసు ప్రభు విశ్వాసకులు కావ్య,శ్రీవిద్య , ఝాన్సీ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 24**

గణపురం మండలం బస్వరాజ్ పల్లె గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన బూడిద స్వామి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి వారి వెంట నాయకులు వార్డ్ మెంబర్ కుక్కముడి రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మిట్ట కుమార స్వామి, బూత్ అధ్యక్షులు సైండ్ల తిరుపతి సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు

# రైతన్నలకి అండగా జిల్లా యంత్రాంగం వేగవంతంగా కొనుగోళ్లు

**నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు గత ఖరీఫ్ రికార్డ్ బ్రేక్ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అంటే ఒక సవాల్, సమస్యలతో కూడుకున్న ప్రక్రియ, కానీ జనగాం జిల్లాలో ఈ ప్రక్రియ చాలా సాఫీగా, సజావుగా, వేగవంతంగా సాగుతుంది. ఎందుకంటె అధికారుల నిరంతర పర్యవేక్షణ, ఆధునిక సౌకర్యాల వినియోగం, వెను వెంటనే సమస్య ల పరిష్కారం, తేమ శాతం పరిశీలన, ఏరోజు వచ్చిన దాన్యాన్ని అదే రోజు తూకం వేయించడం, ట్యాబ్ ఎంట్రీ చేపించి డబ్బులు వెంటనే జమ చేయడం వంటివి చేయడమే ఇందుకు ఉదాహరణ. ఏ సీజన్ కు ఆ సీజన్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పక్కా కార్యాచరణ వల్ల జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన కొనుగోళ్ళ వివరాలు. గత ఖరీఫ్ రికార్డ్ కంటే ప్రస్తుత ఖరీఫ్ 2025 -26 సీజన్లో ఇప్పటివరకు 37,101 మంది రైతుల నుంచి 14,73,608 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 329.74 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇది గత ఖరీఫ్ 2024 - 25 సీజన్ కంటే ఎక్కువ అని గత ఖరీఫ్ 2024-25 సీజన్ లో మొత్తం 9,10,431 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 211.21 కోట్ల రూపాయలు ల్ రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ ఖరీఫ్ 2025 -26 సీజన్లో సన్న ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ రూపేణా ఇప్పటికే 12.01 కోట్లు వారి అకౌంట్లలో జమ అయిందన్నారు. జిల్లాలో ప్రోక్యూర్మెంట్ మొదలైనప్పటినుంచి నేటివరకు కొనుగోలు కేంద్రాలలో కొన్న ప్యాడీ వెనువెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు పంపించి, సంబంధిత కొనుగోలు వివరాలు ఏరోజుకారోజు ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా ఏ జిల్లాలో లేనివిధంగా రైతులకు వేగంగా డబ్బు చెల్లించడంతో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిరంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, సాఫీగా సాగేలా అధికారులు కృషి చేస్తున్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు
- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం - కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలి
- కాలువల ద్వారా గ్రామాలలో చెరువులు, కుంటలు నింపుకోవాలి - ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి రావాలి.
- నేను కాంగ్రెస్, బిఆర్ఎస్, ఇండిపెండెంట్ అనే ఆలోచన మానుకోవాలి - ఎల్లప్పుడూ తోడుగా, అండగా ఉంటాను
- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం - మనందరం కలిసి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుదాం.
- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు చేయూత అందించే పథకం కల్యాణ లక్ష్మి పథకం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు



ప్రజా జ్యోతి రఘు నాధ పల్లి 25.12.2015

లింగాల ఘనపూర్ మరియు రఘునాథపల్లి మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండ౯లానికి సంబందించిన 60మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 60లక్షల 06వేల 960రూపాయల విలువగల చెక్కులను అలాగే రఘునాతపల్లి మండలానికి సంబందించిన 95 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 95లక్షల 11వేల 11రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నాకు అవకాశం ఇస్తే లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండలాలకు గోదావరి జలాలు తీసుకువచ్చి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం అశ్వరావుపల్లి, నవాబ్ పేట రిజర్వాయర్లను నింపి కాలువల ద్వారా రెండు మండలాలకు సాగు నీరు తీసుకువచ్చానని తెలిపారు. రెండో పంటకు సైతం పూర్తి స్థాయిలో సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కొత్తగా ఎంపికైన సర్పంచులు మీ మీ గ్రామాలలో చెరువులు, కుంటలను కాలువల ద్వారా నింపుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. నేను కాంగ్రెస్, బిఆర్ఎస్, ఇండిపెండెంట్ అనే ఆలోచనను మానుకోవాలని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీ యాలు చేయాలని ఎన్నికల తర్వాత అభివృద్ధి పైన మాత్రమే దృష్టి పెట్టాలని వెల్లడించారు. ఎల్లపుడు మీ అందరికీ తోడుగా, అండగా ఉంటానని రాజకీ యాలకు అతీతంగా గ్రామాలను, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుం దామని చెప్పారు. మనం దరం కలిసి గ్రామాల అభివృ ద్ధికి, ప్రజా సంక్షే మానికి పునరంకితం అవుదామని పిలుపుని చ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తు న్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తు న్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజ కవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారద ర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆడపిల్లల తల్లిం౯డ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకు ంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర౯మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాం బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ శివ కుమార్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికా రులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి



ఎల్కతుర్తి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో ఇటీవల వార్డు మెంబర్ గా గెలుపొందిన పెద్ది శ్రీపాల్ రెడ్డి ఉప సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఉప సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామంలో అత్యంత ప్రధాన సమస్యగా ఉన్న త్రాగునీటి బోరింగు సమస్యను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని తక్షణమే పరిష్కరించారు. దీనివల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్యకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, మేము పెద్ది శ్రీపాల్ రెడ్డి పై పెట్టుకున్న నమ్మ కం వమ్ము కాలేదు. ఆయన ప్రజాప్రతినిధిగా బాధ్యత యుతంగా పనిచేస్తూ, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరిస్తున్నారు అంటూ వర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అభివృద్ధి పనులపై చొరవ చూపుతున్నారని కొనియాడారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిరంతరం కృషి చేస్తానని ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ ఎండి. హైమద్ పాషా, ఎండి. అంజద్ పాషా, ఎండి. చాంద్ పాషా, ఎండి ఐమద్ (జహీర్ ఖాన్), ఎండి రాజబోస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డిడిఎన్ఎస్ అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పరామర్శ

### ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి

ఎల్కతుర్తి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)



ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామానికి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు సిద్ధాంతి సంతోష్ కుమార్ అయ్యగారు ఇటీవల అకాల మరణం చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మృతుని కుటుంబాన్ని ఆయన స్వయంగా పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుదేవ శర్మ మాట్లాడుతూ, సిద్ధాంతి సంతోష్ కుమార్ అయ్యగారు అర్చక వృత్తిలో నిబద్ధతతో, భక్తి భావంతో సేవలు అందించారని గుర్తుచేసు కున్నారు. ఆయన మరణం అర్చక సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ఆ పరమేశ్వరుడు మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం,శాంతి ప్రసాదించాలని ప్రార్థించారు.అలాగే, మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, ధూప దీప నైవేద్య సంఘం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అర్చక కుటుంబాలకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఇలాంటి విషాద సందర్భాల్లో సంఘం బాధ్యతగా ముందుకు వస్తుందని ఆయన తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మహిళా నాయకులు విశాలాక్షి,హనుమకొండ జిల్లా ధూప దీప నైవేద్య సంఘం అధ్యక్షులు సిద్ధాంతి గణేష్ కుమార్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సిద్ధాంతి సదానిరంజన్, అర్చకులు నందనం రవితో పాటు పలువురు అర్చకులు, సంఘ నాయకులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పి సంఘీభావం తెలిపారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)



: శాంతి, ప్రేమ, కరుణల సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన ద్వారా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని ప్రజలు ప్రేమ, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలను పరస్పర సౌహార్దంతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, భగవంతుని దీవెనలు అందరికీ ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## అల్టిట్యూడ్ హైస్కూల్లో అట్టహాసంగా క్రిస్మస్ వేడుకలు

ఎల్కతుర్తి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)



ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. చిన్నారులు శాంటా క్లాజ్ డ్రెస్సులు ధరించి వేషధారణలతో, ఆటపాటలు, కోలాటం, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన డాన్స్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుష్పూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ యొక్క గొప్పతనం, ఈ పండుగను ఎందుకు జరుపుకుంటామనే అంశాలను వివరించారు. యేసు క్రీస్తు దేవుని కుమారుడిగా ప్రపంచానికి ప్రేమ, శాంతి, క్షమ మరియు త్యాగం అనే విలువలను బోధించారని తెలిపారు. యేసు దేవుని విశిష్టత మానవాళికి దారి చూపే వెలుగుగా నిలిచిందని, ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో ప్రాసంగికమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, హెడ్మాస్టర్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ప్రీ%-%ప్రైమరీ ఇంచార్జ్ అంబాల లావణ్యతో పాటు సరిత, రమ్య, భవాని, దివ్య, రచన, మౌనిక తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు

## ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కడారి రమ ప్రసాద్ బీజేపీలో చేరిక

### బండి సంజయ్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం

ఎల్కతుర్తి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)



ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కడారి ప్రసాద్ బీజేపీలో చేరారు బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కడారి ప్రసాద్‌కు పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కడారి ప్రసాద్ మాట్లాడుతూ, దేశాభివృద్ధి రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు గ్రామస్థాయిలో ప్రజలకు జవాబుదారీ పాలన అందిస్తున్న బీజేపీ విధానాలు తనను ప్రభావితం చేశాయని పేర్కొన్నారు ఇందిరానగర్ గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ అడుగుజాడల్లో నడుస్తూ పనిచేస్తానని కడారి ప్రసాద్ హామీ ఇచ్చారు గ్రామంలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడంతో పాటు యువతను మహిళలను పార్టీలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బండి సంజయ్ కడారి ప్రసాద్ లాంటి అనుభవజ్ఞులు బీజేపీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బీజేపీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కృషి కీలకమని పేర్కొన్నారు మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామంలో బీజేపీకి ప్రజాబలం మరింత పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ రానున్న రోజుల్లో ఎల్కతుర్తి మండలంలో బీజేపీ జెండాను ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిని పల్లి ప్రవీణ్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు